కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు సర్వే

పెద్దపల్లి, నవంబర్29: కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోం వచ్చే నెల 2నుంచి15వ తేదీ వరకు వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టనున్నారని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో విలేకరల సమావేశంలో మాట్లాడారు. ఎండీటీ చికిత్స అందిస్తే కుష్టు వ్యాధిని వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని తెలిపారు. జిల్లాను కుష్టు రహితంగాగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. చర్మంపై ఏ రకమైన మచ్చలున్న దగ్గరలోని ఆరోగ్య కార్యకర్త, పీహెచ్‌సీ వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అలాగే వచ్చే నెల డిసెంబర్ 1న ఎయిడ్స్ డే నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌వో తెలిపారు. హెచ్ఐవీ నియంత్రించేందుకు ప్రభుత్వం తరుపున చర్యలు తీసకుంటున్నట్లు వెల్లడించారు.

గొర్రెలకాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాములు యాదవ్

రాములుయాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ హరియాదవ్

పెద్దపల్లి/పెద్దపల్లి రూరల్/పెద్దపల్లి టౌన్, నవంబర్ 29: గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బీఆర్ఎస్ సీనియర్ నేత, పెద్దకల్వల మాజీ ఎంపీటీసీ సలేంద్ర రాములుయాదవ్, రాష్ట్ర కార్యదర్శిగా వేల్పుల నాగరాజుయాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాత రాజుయాదవ్ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరియాదవ్, ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. కలెక్టరేట్ సమీపంలోని జిల్లా కేంద్ర కార్యాలయంలో జీకెఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఇక్కడ బత్తిని లక్ష్మణ్‌యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, మెండే అంజయ్యయాదవ్, తమ్మినవేని కొమురయ్య యాదవ్, బండ నిఖిల్‌యాదవ్, అల్లి సురేశ్‌యాదవ్, అమ్ముల భూమయ్యయాదవ్, తాతరాజు యాదవ్, కే శ్రీనివాస్, జంగ మహేందర్‌యాదవ్, పోల్ రాజుయాదవ్, శంకర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజుయాదవ్, నర్ల సాయి యాదవ్, బత్తుల లింగంయాదవ్, తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

బహుమతులు అందజేస్తున్న మేయర్ డా బంగి అనిల్‌కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్29: తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేలా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని రామగుండం కార్పొరేషన్ మేయర్ డా బంగి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఐఐటీ గ్రాండ్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. టెస్టులో మొదటి ర్యాంకు సాధించిన 9వ తరగతి విద్యార్థులు నిజామోద్దీన్, వైష్ణవి, 8వ తరగతి విద్యార్థులు మానస్వి, శివసాత్విక్, 7వ తరగతి విద్యార్థి యశ్వంత్, విష్ణుతేజ, 6వ విద్యార్థులు అశ్విన్, రితమ్, లాస్యను అభినందించారు. ఇక్కడ 16వ డివిజన్ కార్పొరేటర్ కిషన్‌రెడ్డి, హెచ్ఎం రవీందర్‌రావు ఉన్నారు.

మిషన్ లర్నింగ్, బిగ్‌డాటాపై వర్క్‌షాప్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 29: సెంటినరీకాలనీలో గల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సీఎస్ఈ, సీఎస్ఎం బ్రాంచ్ రెండు రోజులపాటు నిర్వహించే మిషన్ లర్నింగ్, బిగ్‌డేటా జాతీయస్థాయి వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరై ప్రారంభించారు. వర్క్‌షాపునకు 25 మంది విద్యార్థులు హాజరుకాగా, మొదటిరోజు పైథాన్, మెషిన్ లర్నింగ్ పరిచయం, బేసిక్స్ వివరించారు. హైదరాబాద్‌కు చెంది న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు సాధిక్, జయసూర్య, అభి ఉపన్యాసంతోపాటు మిషన్ లర్నింగ్ టూల్స్‌తో విద్యార్థులకు ప్రాక్టికల్స్ ద్వారా నేర్పించారు. ఇక్కడ కన్వీనర్ డా పీ తిరుపతి, కోఆర్డినేటర్లు శ్రీనివాసన్, వంశీ, అజ్మీ రా నరహరి, శ్రీధర్, సమన్వయకర్తలు సందీప్, సహస్ర, అంకిత, దేవి, చరణ్ ఉన్నారు.

జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్‌కు హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ పాటకు చిందులేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందర్, నాయకులు

జయహో .. కేసీఆర్

ఖనిలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కోల్‌సిటీ: గోదావరిఖనిలో తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీయూఎఫ్ నేతలు

కోల్‌సిటీ, నవంబర్ 29: తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చడం కోసం చావునోట్లో తలపెట్టి.. స్వరాష్ట్రం సాధించిన కార్యదక్షుడు, తొలి సీఎం కేసీఆర్ అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్)రాష్ట్ర కోకన్వీనర్ డా వాసంపల్లి ఆనంద్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖనిలో టీయూఎఫ్ ఆధ్వర్యంలో దీక్షా దివస్‌లో భాగంగా తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ, కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో కేంద్రం దిగి వచ్చి స్వరాష్ట్రం ప్రకటించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పదేళ్ల కిందటి పరిస్థితి పునరావృతం అవుతున్నదని విచారం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఏడాదిలోనే తెలంగాణను మళ్లీ పదేళ్లు వెనక్కినెట్టిందన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్‌కు ఎందుకు ఓట్లు వేశామో అంటూ ప్రజలు తల కొట్టుకుంటున్నారంటే.. రాష్ట్రంలో ఎలాంటి పాలన సాగుతుందో అర్థమవుతుందన్నారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో సీట్ల కోసం బారులు తీరినవారు.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి హయాంలో అదే గురుకుల విద్యార్థులు హాస్పిటల్‌లో సీట్ల కోసం బారులు తీరాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను చూస్తే బడేమియా, చోటేమియా అన్నట్టు ఉందన్నారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన వాగ్దానాలు కూడా నిలబెట్టుకోలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, మాదిగ జేఏసీ నాయకులు ఈదునూరి నర్సింగ్, కనుకుంట్ల రమేశ్, చిలుక ప్రసాద్, మామిడిపల్లి శ్రీనివాస్, చిలుమల సంతోష్, అడ్లూరి రాములు పాల్గొన్నారు.

అమెరికాలో దీక్షాదివస్

పాలకుర్తి, నవంబర్29: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఆస్టిన్ అనే పట్టణంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నాయకుడు వ్యాళ్ల హరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆమెరికాలో సైతం దీక్షా దివస్ నిర్వహించామని ఎన్ఆర్ఐ నాయకుడు వ్యాళ్ల హరీశ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం కల సాకారమైందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

పాలకుర్తి: దీక్షాదివస్ సందర్భంగా అమెరికాలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకులు

నాణ్యమైన వైద్య సేవలందించాలి

పేషంట్స్‌కు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

- దవాఖానలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- జిల్లా ప్రభుత్వ దవాఖాన సందర్శన

పెద్దపల్లి టౌన్, నవంబర్29: పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన దవాఖానకు వచ్చే ప్రజల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, నాణ్యమైన వైద్య సేవలందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం ఆయన దవాఖానను సందర్శించారు. దవాఖానలో ఇన్, అవుట్ పేషెంట్స్‌కు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది ప్రవర్తనను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేషంట్స్, ప్రజలకు అనూకులంగా ఉండే విధంగా దవాఖాన ముఖద్వారం దగ్గరగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఆపరేషన్ థియేటర్, డెంటల్ విభాగం, ఆయుష్మాన్ భారత్, కంటి శస్త్ర చికిత్సలు, ల్యాబ్ పనితీరు మెరుగుపడిందన్నారు. అనంతరం ఫిజియోథెరపి పేషెంట్స్ సంఖ్యను 15మందికి ఎక్కువగా నిత్యం హాజరయ్యేలా డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉచిత ఫిజియోథెరపి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. ఇక్కడ ఆర్ఎంవో రవీందర్, డాక్టర్లు, సిబ్బంది, తదితరలు ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, నవంబర్29: వచ్చే నెల 4న జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను శుక్రవారం రామగుండం సీపీ శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, ఈఈ పంచాయతీరాజ్ గిరీశ్‌బాబు, ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి తహసీల్దార్ రాజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్ ఉన్నారు.

కేశోరాం బోనస్ చర్చలు వాయిదా

పాలకుర్తి, నవంబర్ 29: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికులకు చెల్లించాల్సిన దీపావళి బోనస్ చర్చలు వాయిదాపడ్డాయి. గత సోమవారం కేశోరాం కర్మాగారంలో బోనస్ కోసం పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు సమ్మె చేపట్టగా, అసిస్టెంట్ లేబర్ కమీషన్ (ఏఎల్‌సీ) చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 29న చర్చలు జరుపుతామని సమ్మె విరమించాలని కోరారు. ఏఎల్‌సి ఆదేశాల మేరకు సమ్మె విరమించిన కార్మిక సంఘం నాయకులు శుక్రవారం చర్చలకు వెళ్లారు. కేశోరాం కార్మికుల బోనస్ కోసం మొదటిసారిగా ఏఎల్‌సీ వద్ద జరిగిన చర్చలు వాయిదా పడ్డాయి. డిసెంబర్13న మళ్లీ చర్చలు జరుపుతామని ఏఎల్‌సీ కార్మిక సంఘం నాయకులకు తెలిపారు. గతంలో మాదిరిగానే, రూ.51,500 బోనస్ చెల్లించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బోనస్ చర్చలు వాయిదా పడుతుండడంతో కార్మికులు నిరాశ చెందుతున్నారు.

ఆర్జీ-1లో క్వార్టర్స్ కౌన్సెలింగ్

గోదావరిఖని, నవంబర్ 29: సింగరేణి ఆర్జీ-1లో శుక్రవారం ఆర్‌సీవోఏ క్లబ్ వద్ద క్వార్టర్ కౌన్సెలింగ్ జరిగింది. క్యాటగిరీ 1 నుంచి 6వరకు ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ జరిగింది. స్థానిక శారదానగర్, విఠల్‌నగర్, బస్టాండ్ కాలనీలోని డీ, టీ2 ఎంబీ, ఎస్టీ2 టైపు క్వార్టర్లకు జరిగిన కౌన్సెలింగ్‌లో 70మంది కార్మికులు దరఖాస్తులను పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెపల్లి పోశం, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్, హన్మంతరావు, సంక్షేమాధికారులు ఇక్బాల్, షరీఫ్, రవీందర్, ఫరోజ్‌ఖాన్ ఉన్నారు.

ఖనిలో పెట్రోలింగ్

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 29: ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు గానూ గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు నడుంబిగించారు. శుక్రవారం 11గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంటవరకు ఆపరేషన్ చభూత్ర పేరుతో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ భూమేశ్, సిబ్బంది పెట్రోలింగ్ చేశారు. మద్యం తాగి రోడ్డుపైకి వచ్చిన వారిని కౌన్సెలింగ్ ఇచ్చారు.

నేడు గురుకులాన్ని సందర్శించనున్న కొప్పుల

ధర్మారం, నవంబర్ 29: మల్లాపూర్‌లోని తెలంగాణ సాంఘిక, సంక్షేమశాఖ బాలికల గురుకుల విద్యాలయాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం సందర్శించనున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాటలో భాగంగా ఈ విద్యాలయాన్ని ఆయన సందర్శిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు సందర్శించి ఇక్కడ మౌలిక వసతులు, భోజన వసతి, ఇతర సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటారని చెప్పారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 29: డిసెంబర్ 1 నుంచి పుణ్యక్షేత్రాలకు గోదావరిఖని ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు కేటాయించినట్లు డిపో మేనేజర్ నాగభూషణం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దైవ క్షేత్రాలకు అద్దె ప్రతిపాదికను భక్తులకు బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అరుణాచలం యాత్రకు డిసెంబర్ 13న సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామన్నారు. అలాగే అయ్యప్ప స్వామి భక్తులకు శబరిమలకు కూడా బస్సులు ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అత్యధిక పని గంటలు సాధించిన కే-10 షావల్

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 29: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీఎం-1గనిలో గురువారం కే-10 షావల్ మూడు షిఫ్టులలో 24 గంటలలో 20.7 గంటలు రక్షణతో పని చేసి నూతన మైలురాయిని నెలకొల్పినట్లు ప్రాజెక్టు అధికారి జీ రాజశేఖర్ తెలిపారు. అధికారుల ప్రోత్సాహం, సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో అత్యధిక ఉత్పత్తి సాధ్యమైందన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రాజెక్టు అధికారి, మేనేజర్, ఉద్యోగులు, సూపర్‌వైజర్లను ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఏరియాకు తద్వారా కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.

ఓసీఎం-1 సందర్శన

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 29: సింగరేణి ఆర్జీ-3 ఓసీఎం-1 గనిని ఐఓసీఎల్ అధికారులు బీ అనిల్‌కుమార్, కమల్ శీల్ శుక్రవారం సందర్శించారు. ఓసీఎం-1 పీవో రాజశేఖర్ ఆహ్వానించి సత్కరించారు. ముందుగా వ్యూ పాయింట్‌ను సందర్శించి బ్లాస్టింగ్ చేసే విధా నం, బ్లాస్టింగ్‌ను వీక్షించారు. అదేవిధంగా వాతావరణ సమతుల్యతపై తీసుకుంటున్న చర్యల గురించి ఓసీఎం-1 పీవో వివరించారు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ స్థితిగతులు, పనులను పరిశీలించారు. వారి వెంట ఓసీఎం-1 అధికారులు రాధాకృష్ణ, ఉదయ్ హరిజన్, ఉదయభాస్కర్, సాయికృష్ణ, తదితరులు ఉన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఓదెల, నవంబర్ 29: మడక గ్రామంలో మాక యాదయ్య ఇల్లు శుక్రవారం సాయంత్రం షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. తాళం వేసి ఉన్న ఇంటిలో నుంచి మంటలు రావడంతో స్థానికులు గమనించి, పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. పోలీసులతోపాటు పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బందికి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఇంట్లోని దుస్తులు, వస్తు, సామగ్రితోపాటు ఇల్లు కొంత మేర దగ్ధమైంది.

2 నుంచి టెక్నికల్ ట్రైనింగ్ బ్యాచ్

పెద్దపల్లి, నవంబర్29: జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్‌లో టెక్నికల్ ట్రైనింగ్ మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 నుంచి ప్రారంభం కానున్నాయని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిశ్రమలకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో టాస్క్ పని చేస్తుందన్నారు. డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం పెద్దపల్లి టాస్క్ రీజినల్ హెడ్ సవీన్‌రెడ్డి లేదా మొబైల్‌నంబర్లలో (9182117078, 93951 13738) సంప్రదించాలని సూచించారు.

షీటీం సేవలపై అవగాహన

మంథని రూరల్, నవంబర్ 29: ఆరెంద గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో షీ టీం సేవలపై విద్యార్థులకు పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వినియోగంతో కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్ మోసాల గురించి షీ టీం ఇన్‌చార్జి మల్లన్న ఆధ్వర్యంలో వివరించారు. ఇక్కడ షీ టీం సభ్యుడు సురేశ్, హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైభవంగా అఖండ రుద్రాభిషేకం

మంథని, నవంబర్ 29: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ శిలేశ్వర- సిద్ధేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అఖండ రుద్రాభిషేకం నిర్వహించారు. వేద పండితులు చిల్లప్పగారి విశ్వనాథం, నల్గొండ శ్రీనివాస్, శ్రీరాంభట్ల నరహరి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం చేయగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా శ్రీ మహాలక్ష్మి ఆలయంలో పూజలు చేశారు. స్థానిక లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం ఏరియాలో శుక్రవారం రాత్రి భక్తులు కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

మోడల్ స్కూల్ తనిఖీ

ధర్మారం, నవంబర్ 29: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి వీరబుచ్చయ్య శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం బాలికలకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్, జీపీ కార్యదర్శి కే రవి, ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, ఎస్‌వో విజయలక్ష్మి ఉన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

బీటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, నవంబర్29: పట్టణంలోని కంచర్‌బావి నుంచి ఎల్లమ్మగుండం చెరువు మీదుగా ఎల్లమ్మగుడి వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి నాణ్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే విజయరమణారావు అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆకుల వెంకటేశ్‌తో కలిసి శుక్రవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఇక్కడ సింగిల్‌విండో మాజీ చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు తూముల సుభాశ్‌రావు, భూతగడ్డ సంపత్, నూగిల్ల మల్లయ్య, నేతలు సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

నూతన నియామకం

కమాన్‌పూర్, నవంబర్ 29: మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీని మండల కేంద్రంలోని ఆదివరహాస్వామి ఆలయ ప్రాంతంలో గల కల్యాణ మండపంలో ఇన్‌చార్జి సిరిసిల్ల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నియమించారు. మండలాధ్యక్షుడిగా కుక్క రవీందర్, ఉపాధ్యక్షులుగా కల్లెపల్లి నర్సింగం, పొట్ల శంకర్, ఆవునూరి ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా దెబ్బట సంతోష్, గొట్టె నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా దామెర దేవయ్య, కోశాధికారిగా పులిపాక శ్రీనివాస్, సభ్యులుగా చిప్పకుర్తి శివలింగం, వడ్డేపల్లి ఎల్లయ్య, చిప్పకుర్తి రాజ్‌కుమార్, ఆవునూరి నర్సయ్య, సలహాదారులుగా నక్క శంకర్, మల్లారపు అరుణ్‌కుమార్ నియామకమైనట్లు వెల్లడించారు.

ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం

మంథని రూరల్, నవంబర్ 29: మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాల్లో వరంగల్-మంచిర్యాల జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163 జీ ట్రెంచ్ కటింగ్ పనులను కలెక్టర్ ఆదేశాలతో జాతీయ రహదారుల అథారిటీ ప్రారంభించిందని తహసీల్దార్ రాజయ్య తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం జిల్లాలను కలిపే నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం సేకరించిన భూమి ని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని ఆయన చెప్పారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా బాసాని రమేష్, S/o. రాజయ్య, R/o. మర్రివాడ, మంథని టౌన్, పెద్దపల్లి జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము పెద్దపల్లి జిల్లాలోని మంథని టౌన్‌లో సర్వే నెం. 307/1, విస్తీర్ణం 396.05 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం. 1-10/D1 గల దానిని "ICICI BANK" LTD, మంథని బ్రాంచ్ వారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ బాసాని రమేష్ గారు 326 చ.గ.ల ఇంటిని బాసాని రాజయ్య, S/o. పాపయ్య, R/o. మంథని మరియు 70.05 చ.గ.ల ఇంటిని బాసాని మల్లమ్మ, W/o. రాజయ్య, R/o. మంథని గార్ల నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెంబర్లు 372/2022 మరియు 373/2022 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంట్ యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1546/2013 గలదిపోయినదని బాసాని రమేష్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై లేదా పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది అడ్రస్‌లో తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ICICI BANK LTD, మంథని బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ మంకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

క్వింటాల్ పత్తి @ ₹7,136

పెద్దపల్లి, నవంబర్29: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ పత్తికి గరిష్ఠ ధర ₹7,136 పలికింది. శుక్రవారం మార్కెట్‌కు 119 మంది రైతులు 441 సంచుల్లో తీసుకొచ్చిన 485క్వింటాళ్ల పత్తిని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటాల్ పత్తిధర అత్యధికంగా ₹7,136, అత్యల్పంగా ₹6,276, మోడల్ ధర ₹6,977 లభించిందని మార్కెట్ సెక్రటరీ దేవరాజ్ పృథ్వీరాజ్ తెలిపారు.

హాస్టల్ సందర్శన

పాలకుర్తి, నవంబర్29: జయ్యారం బాలుర వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి వేణుగోపాల్‌రావు సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం అందించడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఇక్కడ హాస్టల్ వార్డెన్ సంపత్‌కుమార్, జీపీ కార్యదర్శి సాయిచరణ్, సిబ్బంది ఉన్నారు.

డీఏలు మంజూరు చేయాలి

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్29: పెండింగ్‌లో ఉన్న డీఏలు మంజూరు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (సీటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మందల శ్రీకాంత్‌రెడ